నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 20 అక్టోబరు 2024
పేజీలు 8

## ఉత్సాహంగా కొనసాగుతున్న 'పల్లె పండగ'



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి.ఎన్.విజయ కుమార్

వివరాలు 3లో

# అధైర్యపడొద్దు ఆదుకుంటాం

- భారీ వర్షాలకు నష్టపోయిన అన్నదాతలకు అండగా ప్రభుత్వం
- దెబ్బతిన్న ప్రతి పంటకు నష్టపరిహారం అందేలా చర్యలు
- తీవ్రంగా దెబ్బతిన్న జొన్న, సజ్జ, అలసందలు, పత్తి, వరి, మినుము
- ఉద్యాన పంటలు బొప్పాయి, కొంత మేర పొగాకుకు కూడా నష్టం
- అకాల వర్షాలతో జిల్లాలో రూ.300 నుంచి రూ.400 కోట్ల మేర నష్టం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి
- పొదిలి, తాళ్ళూరు మండలాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే కందుల, ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి పర్యటన
- దెబ్బతిన్న పంటలు పరిశీలన, రైతులతో ముఖాముఖి







పొదిలి, తాళ్ళూరు, మేజర్‌న్యూస్ : ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను అన్నివిధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం పొదిలి మండలం కొండాయపాలెం, తాళ్లూరు మండలం రామభద్రాపురం, మాధవవరం గ్రామాలలో జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియాతో కలసి ఆయన పర్యటించారు. పొదిలిలో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, తాళ్లూరులో స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలకు 17 మండలాలు ప్రభావితమయ్యాయన్నారు. ముఖ్యంగా పశ్చిమ ప్రాంత రైతులు బాగా నష్టపోయారన్నారు. జొన్న, సజ్జ, అలసందలు, పత్తి, వరి, మినుము పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అదే విధంగా ఉద్యాన పంటలైన బొప్పాయి, కొంత మేర పొగాకుకు కూడా నష్టం జరిగిందన్నారు. ఈ అకాల వర్షాల వలన జిల్లాలో సుమారు 300 నుండి 400 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని మంత్రి చెప్పారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇప్పించడంతోపాటు బ్యాంకులు ఇచ్చిన తిరిగి చెల్లించే విషయంలో రీషెడ్యూల్ చేసేలా చర్యలు

మిగతా 3లో




# సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలి

- పారదర్శకంగా పథకాలు అమలయ్యేలా చూడాలి - స్వచ్ఛ భారత్, పేదరిక నిర్మూలనపై ప్రభుత్వం దృష్టి
- పల్లెవనాలు ఏర్పాటుకు నిధులు మంజూరు: కలెక్టర్ జె.వెంకటమురళి
- గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ
- జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్రం నిధులతో అమలయ్యే సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించాలని బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. కమిటీ ఛైర్మన్‌గా ఎంపి కృష్ణప్రసాద్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి పైసా నిరుపేదకు చేరాలన్నారు. అత్యంత పారదర్శకంగా పథకాలు అమలుతో పాటు అభివృద్ధి పనులు జరగాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా అత్యంత వెనుకబాటులో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరాలని సూచించారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఐదో స్థానంలోకి ఎదగాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వివరించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికి విద్య అందడం, యువత నైపుణ్యాలు అభివృద్ధి చేయడం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేలా ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ప్రాథమిక వైద్యం ప్రతి ఒక్కరికి అందాలని, ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు ఉపాధి చూపించాలని చెప్పారు. అభివృద్ధి పనులు, ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. స్వచ్ఛ భారత్, పేదరిక నిర్మూలనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. బాపట్ల జిల్లాలో యువతకు ఉపాధి చూపడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, స్వయం ఉపాధి కల్పించడమే ప్రాధాన్యతగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదరికం నుంచి ప్రజలు విముక్తి పొందేలా అధికారులు పనిచేయాలని తెలిపారు. అర్హులైన ఎస్టీలందరికీ జాబ్ కార్డులు జారీ చేయాలని, ఉపాధి హామీ పథకం ద్వారా అధికంగా పనులు కల్పించాలని తెలిపారు. యువతలో నైపుణ్యాలకు అభివృద్ధి కల్పించే దిశగా శిక్షణ ఇవ్వాలన్నారు. గృహాల నిర్మాణాలలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ఇళ్ల గురించి ఆరా తీశారు. సమగ్ర వివరాలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. 1.38 లక్షల మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. జల జీవన్ మిషన్ కింద రూ.578 కోట్ల నిధులు మంజూరు కాగా 40 శాతానికి మించి పనులు చేయకపోవడం ఏమిటని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులనునిలదీశారు. పనులు చేసినప్పటికీ నిధులు విడుదల కాలేదని అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. నిలిచిన నిధులపై తక్షణమే నివేదిక ఇవ్వాలని చెప్పారు.

గ్రామాలలో సుస్థిర ఆస్తులు సమకూర్చడమే లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధులను ఖర్చు చేస్తుందని



మిగతా 3లో

## బిఇసిలో క్యూజిస్ సాఫ్ట్వేర్‌పై కార్యశాల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో శనివారం క్యూ జిఐఎస్ ఫర్ సివిల్ ఇంజనీర్స్ (హాండ్స్ ఆన్ ట్రైనింగ్ విత్ రియల్ వరల్డ్ ఎగ్జాంపుల్స్) అనే అంశంపై మూడీస్ ఎనలిటిక్స్, బెంగళూరు అసిస్టెంట్ డైరెక్టర్ జి మణి ప్రకాష్ రెడ్డి చే ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి సివిల్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ కి క్యూ జి ఐ ఎస్ సాఫ్ట్ వేర్ ఉపయోగాల గురించి క్లుప్తంగా వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ నజీర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి చంద్రశేఖర రావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ నాగ సతీష్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ వై.రవి,ఎస్ గణపతి ప్రసాద్, కే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అట్లతద్ది వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలం లోని గ్రామాలలో అట్లతద్ది వేడుకలను మహిళలు శనివారం అత్యంత కోలాహాలంగా,ఘనంగా నిర్వహించుకున్నారు.అట్లతద్ది సందర్భంగా పలు గ్రామాలలో చెట్లకు ఊయల లను కట్టి మహిళలు,యువత ఉయ్యాలలో ఊగారు.అట్లతద్ది సందర్భంగా మహిళలు వయసుతో సంబంధం లేకుండా గోరింటాకు అలంకరించుకున్నారు. అన్నం,గోంగూర పచ్చడి,పెరుగుతో భోజన కార్యక్రమాలను ప్రారంభించారు. ముఖ్యంగా పెద్ద వయసు కల ముత్తైదువులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను యువకుతకు గుర్తు చేస్తూ పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి చెబుతూ సంతోషంగా గడిపారు. యువతులు ప్రకృతి సిద్ధంగా లభించే గోరింటాకు దొరకకపోవటంతో మార్కెట్లో విక్రయించే "మెహందీ కోన్" ను కొని తెచ్చి చేతులకు అలంకరించుకున్నారు.కొత్తగా వివాహమైన ఆడపిల్లలు గృహంలో వేడుకలను ఎక్కువగా జరుపుకున్నారు.ఇస్తినమ్మ వాయనం-పుచ్చుకొంటినమ్మ వాయనం అంటూ మహిళలు అట్లతద్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## పులి శ్రీను హత్యపై విచారణ చేపట్టాలి




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం వాడరేవు పిడుగురాళ్ల జాతీయ రోడ్లు ఇటీవల మరణించిన పులి శ్రీనివాసరావు కేసును పోలీసులు పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన కుటుంబ సభ్యులు మరియు పాపాయిపాలెం గ్రామస్తులు శనివారం చీరాలలో ఆందోళన చేపట్టారు చీరాల మండలంలోని పాలాలకు చెందిన వారంతో ట్రాక్టర్లలో తరలివచ్చి ముందుగా మలయాళం సింగ్ యాదవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ర్యాలీగా బయలు దేరి గడియార స్తంభం నందు మానవహారం నిర్వహిం చారు పులి శ్రీనివాసరావుని హత్య చేసిన దోషలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి జిల్లా ఎస్పీ వచ్చి తన అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డిఎస్పి జగదీష్ నాయక్ మాట్లాడుతూ గుంటూరు ల్యాబ్ నుంచి రిపోర్టు వచ్చిన తర్వాత తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## క్వారీ గుంతలో పడి బాలుడి మృతి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీకి చెందిన గంట సామేలు (11) పశువులు మేపేందుకు పొలానికి వెళ్లి క్వారీ గుంతలో ఈత కొట్టేందుకు దిగి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు మృతుని తండ్రి శివ తెలిపారు

# విద్యుత్ సమస్యలను పరిష్కరించండి



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో రెవెన్యూ డివిజన్ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు విద్యుత్తు ఇంజనీర్ కార్యాలయం విద్యుత్ రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు చేయక పోవడం శోచనీయమని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సి వి మోహన్ రావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని మాసముల నుండి రేపల్లె విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని రేపల్లె రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ సబ్ ఇంజనీర్ భట్టిప్రోలు ఇంజనీర్ రేపల్లె డిప్యూటీ ఇంజనీర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నేటి వరకు ఎవరిని నియమించనందున ఇన్చార్జిలు బాధ్యతలు నిర్వహించుచున్నారని ఆయన పేర్కొన్నారు కానీ ఇన్చార్జులు తమ ఉద్యోగ బాధ్యతను అదనంగా ఇంచార్జి బాధ్యతలు నిర్వహించుచున్నందున అధిక పని భారంతో సమర్థవంతంగా సకాలంలో విద్యుత్ వినియోదారుల సమస్యలను పాలనాపరమైన సమస్యలను పరిష్కరించలేక పోవుచున్నందున విద్యుత్ వినియోగాలు తమ సమస్యలను సకాలంలో పరిష్కారం కాక ఆర్థికంగా మానసికంగా చాలా బాధలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు కావున రేపల్లెలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం విద్యుత్తు రెవిన్యూ కార్యా లయం ఏర్పాటు చేయుటకుపై ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయుటకు విద్యుత్ వినియోదారుల సమస్యలను సకా లంలో పరిష్కరించుటకు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ బాపట్ల పార్లమెంటు సభ్యులు టి కృష్ణ ప్రసాద్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పట్నాభివృద్ధి సంఘం తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహం సామాజిక దురాచారం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాల్యవివాహం సామాజిక దురాచారమని, వ్యక్తిగత చట్టాలు, వాటిలోని సాంప్రదాయాలు బాల్య వివాహ చట్టాన్ని అడ్డుకోజాలవని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూడ్,జస్టిస్ జేబీ పార్దివాల,జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది.బాల్య వివాహాల నిర్మూలనకు, బాల్య వివాహ నిరోధక చట్టం అమలుకు జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా కొందరు అధికారులను నియమించాలని, వారికి ఇతర బాధ్యతలు ఏవి అప్పగించకూడదని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు తెలియజేసింది.అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సర్వే నిర్వహించాలని జిల్లా స్థాయిలో బాల్య వివాహాల నిరోధించే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలియజేసింది.సుప్రీంకోర్టు తీర్పు ను స్వాగతిస్తూ బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో బాల్య వివాహరహిత భారతదేశం అనే కార్యక్రమాన్ని యాక్సెస్ టు జస్టిస్, సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాక్సిస్ టు జస్టిస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బడుగు కిషోర్,సోషల్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజాదిబోరా, డిసిపిఓ పురుషోత్తం,రోజ్ ప్రసాద్,డాక్టర్ గుదే రాజారావు, నాగరాజు, శామ్యూల్ తదితరులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

# 22న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బిసి,ఎస్సి,ఎస్టీ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి చేతివృత్తి దారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేతివృత్తి దారుల సమాఖ్య ఎ.పి.ఆధ్వర్యంలో ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ శాఖ కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ధర్నాల్లో చేతి వృత్తి దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ కోరారు.శనివారం భట్టిప్రోలు లోని ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేతివృత్తులను ప్రోత్సహిస్తామని 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆయా కార్పొరేషన్లకు ఛైర్మన్ లను,పాలకవర్గాలను నియమించి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకుండా చేతివృత్తి దారులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు "సూపర్ సిక్స్"వాగ్దానాలతో పేదలను,చేతివృత్తి దారులను ఆదుకుంటామని హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు నాయుడు వంద రోజులు గడిచిన,చేతివృత్తి దారులను ఆదుకునేందుకు అమలు చేయలేదని బాలాజీ అన్నారు. ఈ సమావేశంలో చేతివృతి దారుల సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటే శ్వరరావు,ఎఐటియుసి నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక పక్కనే ఉన్న చెత్త వ్యర్థాలు తొలగింపు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నంలోని ఫిషర్మెన్ కాలనీకి మరియు స్మశాన వాటికకు వెళ్లే రహదారికి (సీసీ రోడ్డు) కి ఇరువైపులా చెత్తా, వ్యర్థాలు వేయటంతో ఆ ప్రాంతం అతా దుర్వాసన వెదజల్లి అక్కడ నివసించే ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలు నుండి ఆ ప్రాంతమంతా చెత్తా, వ్యర్థ పదార్థాలతో నిండి అవి కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతుంది ఆ ప్రాంత ప్రజలు ఆ దా రిన నడవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ సర్పంచులు గాని కార్యదర్శులు గాని పట్టించుకోకపోవడం ఘమనియం ఈ సందర్భంలో ఇటీవల కార్యదర్శిలు బదిలీలో భాగంగా నిజాంపట్నం పంచాయతీకి నూతన కార్యదర్శిగా వచ్చిన ఎం శ్రీనివాసరావు కొద్దికాలం లోనే ఆ సమస్య ఆయన దృష్టికి వచ్చింది స్పందించిన కార్యదర్శి శ్రీనివాసరావ శనివారం వర్షం పడుతున్నప్పటికీ లెక్క చేయక తన సిబ్బంది మరియు కార్మికులు జెసిపి సహాయంతో ఎప్పటినుండో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగిస్తు ఆ ప్రాంతం అంతా శుభ్రం చేయటంతో ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బుజ్జిరెడ్డి ఆత్మహత్యకు వైసీసీ నాయకుల వేధింపులే కారణం



చీరాల (రూరల్) మేజర్‌న్యూస్: చీరాల మండలం కావూరివారిపాలెంలో విషాదం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కోటా వెంకటేశ్వరెడ్డి అలియాస్ బుజ్జిరెడ్డి ఉరి వేసుకుని శనివారం బలవణ్మరనానికి పాల్పడ్డాడు. తన మృతికి గ్రామ వైసీపీ నాయకుల వేధింపులే కారణమంటూ సూసైడ్ లెటర్ రాసి మరి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వినాయక చవితి వేడుకల్లో టిడిపి వైసిపి-ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ నుంచి తమ కుటుంబాన్ని వైసీపీ నాయకులు టార్గెట్ చేశారని మృతుడు లెటర్ లో పేర్కొన్నాడు. అయితే గ్రామ పెద్దలుగా ఉన్న నలుగురు వైసిపి నాయకులు బుజ్జిరెడ్డి కుటుంబంతో మాట్లాడితే లక్ష జరిమానా విధిస్తామని హుకుం జారీ చేశారని..ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురైన బుజ్జిరెడ్డి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని కొడుకు సమరసింహారెడ్డి పోలీసులకు పిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యులను టీడీపీ నాయకులు పరామర్శించారు.కొడుకు ఫిర్యాదు మేరకు ఈపురుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పారిశుధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె పెనుమూడి రహదారి మార్గంలోని రేపల్లె ముఖ ద్వారం వద్ద గత కొద్ది కాలంగా రోడ్డు ప్రక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం వ్యర్థ పదార్థాలను జేబీసీ యంత్ర సహాయంతో రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివ రావు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ రామచంద్రరావు అసిస్టెంట్ సురేంద్ర కుమార్ సచివాలయ ఉద్యోగులు దగ్గరుండి పారిశుధ్యం మెరుగుపరిచే చర్యలు చేపట్టారు రేపల్లె నుండి పెనుమూడి వెళ్లే ముఖ ద్వారం రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం కొబ్బరి బోండాలు పెద్ద పదార్థాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన మున్సిపల్ పారిశుధ్య శాఖ అధికారులు వెంటనే వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టారు.

## సంకల్పం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు చేయూత



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదలంక,పెసర్లంక గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సంకల్పం ఫౌండేషన్ అధ్యక్షురాలు కే ఎన్ శిరీష ఆధ్వర్యంలో శనివారం ఆహార పదార్థాలు, స్టేషనరీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణాపరివాక లంక గ్రామాలలో ఎన్నడూ లేని విధంగా వరదల ప్రభావంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దీనిలో భాగంగా పాఠశాలల విద్యార్థులు కూడా అవస్థలు పడ్డారని,వారికి చిరు శాకారాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల విద్యార్థులకు సహకారం అందిం చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు సురేష్‌కు మార్,పి శేఖర్ బాబు, వి.సత్యనారాయణ, వి.ప్రతాప్,ఐ ఈడి ఉపాధ్యాయురాలు మేరీ పాల్గొన్నారు.

## పల్లె పండుగతోనే గ్రామాల అభివృద్ధి

దర్శి, మేజర్‌న్యూస్: పల్లె పండుగ కార్యక్రమం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయాని కనిగిరి డి. ఎల్. డి. ఒ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని త్రిపుర సుందరిపురంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. పల్లె పండుగ అనే కార్యక్రమంలో భాగంగా దర్శి మండల ంలోని కొత్తపల్లి, త్రిపుర సుందరి పురం గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్,సైడ్ రైన్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కనిగిరి డిఎల్డిఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ కృష్ణ మూర్తి, ఈ ఓపిఆర్డి ఏ సుధాకర్ రావు, పంచాయితీ కార్యదర్శులు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కొనసాగుతున్న పల్లె పండగ



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చదలవాడ గ్రామంలో రూ 35 లక్షలతో సిసి రోడ్లు, ఉప్పుగుండూరు గ్రామంలో రూ 45 లక్షలతో సీసీ రోడ్డులకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, యూనిట్ ఇంచార్జి కనగాల శ్రీనివాసరావు, ఉప్పుగుండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, చదలవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి సురేష్, లంక నాగలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ బేబీ రాణి, డి.ఇ. కృష్ణ మోహన్, ఎం.పీ.డి.ఓ. నాగలక్ష్మి, తహసీల్దార్ ప్రవీణ్, మండల, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## అధైర్యపడొద్దు ఆదుకుంటాం

మొదటి పేజీ తరువాయి

తీసుకుంటామన్నారు. కౌలు రైతులను కూడా ఆదుకునేందుకు చట్టం తీసుకువస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు పంటల ఇన్స్యూరెన్స్, నష్టపరిహారం సత్వరమే అందేలా చూస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3749 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, 3231 మంది రైతులు నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు వేశారన్నారు. వాటితో పాటు 560హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతినట్లు ఆమె చెప్పారు. ఈ మేరకు పంట నష్టం ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి పంపించామన్నారు.

పంటలు చాలా మేరకు దెబ్బతిన్నాయని, రైతులకు ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయాన్ని త్వరగా అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మార్కాపురం నియోజకవర్గంలో పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురం మండలాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు భారీగా నష్టపోయి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని మంత్రి, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లానన్నారు. తక్షణమే వారు స్పందించి స్వయంగా దెబ్బతిన్న పంటల పరిశీలనకు వచ్చారన్నారు. ముఖ్యంగా సజ్జ, పొగాకు పంట రైతులు తీవ్రంగా నష్టపోయారని, సదరు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఇన్స్యూరెన్స్, నష్టపరిహారం అందేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా వారి వెంట కనిగిరి, ఒంగోలు ఆర్.డి.ఓ.లు. కేశవర్ధన్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యానశాఖ అధికారి గోపిచంద్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి డి నాగ వెంకటలక్ష్మి



అద్దంకి మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి నాగ వెంకటలక్ష్మి అన్నారు. ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజన పథకం తనిఖీలో భాగంగా అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి శనివారం మధ్యాహ్నం పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగది, స్టాక్ రూము, ఇతర సౌకర్యాలు గురించి విచారించి తగు సూచనలు చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందజేయచున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని న్యాయమూర్తి డి.నాగవెంకటలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యర్రమోతు రమేష్ బాబు, మరియు (రిటైనర్ అడ్వకేట్స్) ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులు షేక్ మహమ్మద్ రఫీ, ఎం ప్రకాష్ పాల్గొన్నారు.

## ఇరువై సూత్రాల ఛైర్మన్ లంకా దినకర్‌కు బొద్దులూరి అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం 20 సూత్రాల అమలు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లంకా దినకర్‌కు భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు అభినందనలు తెలియజేశారు. ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. బొద్దులూరితో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడండి

### రామచంద్ర యాదవ్ లేఖను ఎన్డీయే స్వీకరించాలి

### న్యాయవాది నర్రావుల శ్రీనివాస్ యాదవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ :తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ వ్రాసిన లేఖను ప్రభుత్వం స్వీకరించాలని న్యాయవాది నర్రావుల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. తిరుమల పరిరక్షణ, పవిత్రతపై మీకు రాజకీయం కావాలా...? పరిష్కారము కావాలా...? అని ప్రశ్నించారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. అదే విధంగా వెంకన్న స్వామి భక్తుడైన బిసివై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ మనోవేదనకు గురైయ్యారన్నారు. తిరుమల పవిత్రత, పరిరక్షణ పాదయాత్ర చేసి పుంగనూరు నుండి తిరుపతి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారన్నారు. అనేక మంది బిసివై పార్టీ అభిమానులు, స్వామీజీలు, స్వామి వారి భక్తులు పాల్గొన్నారు. నెయ్యి కల్తీ జగకుండా శాశ్వత పరిష్కారం చూపుతూ తాను 1000 గోవులు స్వయంగా ఇస్తానని, లక్ష గోవులు సమాకూర్చాగలను అని టిటిడికి సొంత డైరీ ఏర్పాటుచేయమని, పలు సూచనలు ముఖ్యమంత్రికి అక్టోబర్ 5న లేఖ ద్వారా తెలియజేశారు. కానీ దీనిపై ఇప్పటికి స్పందన లేకపోవటం, మౌనం వహించటం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా తిరుమల పవిత్రత, పరిరక్షణ కోసం శాశ్వత పరిష్కార మార్గం దిశగా ప్రకటన చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో బిసివై పార్టీ భవిషత్తు కార్యాచరణ ఉంటుందని నర్రావుల శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు.

## సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలి

**మొదటి పేజీ తరువాయి** జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా నిధులు కేటాయిస్తుందని వివరించారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంతో ప్రభుత్వం నిధులిస్తుందన్నారు. ప్రజలకు సక్రమంగా పథకాలు చేరుతున్నాయా లేదా పర్యవేక్షించడానికే దిశ సమావేశం ప్రతి మూడు నెలలకొకసారి జరుగుతుందన్నారు. పల్లె వనాలు ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. 19 మండలాలలో 19 వేల ఇంకుడు గుంతలు తీయాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో సమగ్ర విచారణ చేసి అర్హులకు మాత్రమే పింఛన్ అందించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. అక్రమ పింఛన్ ఏరివేత జరగాలని స్పష్టం చేశారు. పింఛన్ సొమ్ము కాజేసిన వారి నుంచి ఆర్‌ఆర్ చట్టం ద్వారా నగదు వసూలు చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంతో విచారించాలన్నారు. పీవీపాలెం మండలంలో పండ్ల మొక్కలు నాటి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా అధికారి సిహెచ్ సత్తిబాబు, ప్రకాశం జెడ్పి సీఈవో చిరంజీవి, గుంటూరు జడ్పీ సీఈవో జ్యోతిబసు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ మృతి

### నివాళులర్పించిన ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్‌శాఖలో స్పెషల్‌పార్టీ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ మాబు సుభానీ (31) శనివారం సాయంత్రం సమయంలో చీమకుర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. సుభానీ భౌతికకాయాన్ని ఒంగోలు, రిమ్స్ హాస్పిటల్‌లో ఉంచగా జిల్లా ఎస్పీ హుటాహుటిన బయలుదేరి ప్రమాదం జరిగిన తీరు, కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలతో నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.


**ONGOLE MUNICIPAL CORPORATION**

e Procurement Tender Notice No. 136/2024-25, Dt.: 19-10-2024

Invitation for RFP for "Development of 100 TPD Bio-methanation Plant for Ongole Municipal Corporation"

| Sl.No. | Activity | Key Dates | Time |
|---|---|---|---|
| 1. | Publication of RFP in eprocurement portal | 21.10.2024 | 10.00 AM |
| 2. | Last Date & time for RFP Availability in eprocurement portal | 04.11.2024 | 5.00 PM |
| 3. | Last date & time for submission of pre-bid queries to apusp24@rediffmail.com | 28.10.2024 | 10.00 AM |
| 4. | Date & Venue of Pre-bid Meeting Offline @ O/o Ongole Municipal Corporation | As per NIT 28.10.2024 | 3.30 PM |
| 5. | Posting of replies to Pre-bid Queries, Corrigendum, Addendum | 30.10.2024 | 04.00 PM |
| 6. | Last date for submission of online Bids | 05.11.2024 | 05.00 AM |
| 7. | Date of opening of technical bids | 06.11.2024 | 10.30 AM |
| 8. | Presentation by Bidder | 08.11.2024 | 10.30 AM |

For more details, contact :
Email : apusp24@rediffmail.com
Municipal Engineer, 9849906599

Commissioner
Ongole Municipal Corporation.

# భైరవకోన సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర




సిఎస్ పురం, మేజర్‌న్యూస్, వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు అధికంగా నీరుచేరి జలకళ సంతరించుకున్న ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి,కందుకూరు మాజీఎమ్మెల్యే దివిశివరాం,విశ్రాంత ఆర్మీ అధికారి కల్నల్ జయరావు భైరవకోన సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా జలపాతం వద్ద ప్రవహిస్తున్న నీటిఉధృతిని వీక్షించిన అనంతరం శ్రీత్రిముఖదుర్గాంబ,కాలభైరవేశ్వ రస్వామి,నగరేశ్వరస్వామిలను ఎమ్మెల్యే, మాజీఎమ్మెల్యే,ఆర్మీ అధికారి,పలువురు దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈసందర్భంగా అర్చకులు ఎమ్మెల్యే ఉగ్రను,మాజీ ఎమ్మెల్యే శివరాం,విశ్రాంత ఆర్మీ అధికారి కల్నల్ జయరావును నాయకులను దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించా రు.అనంతరం దేవస్థానం పరిసరాలను పరిశీలించి వర్షాలు అధికంగా కురుస్తున్నందున భక్తులు పర్యాట కులకు ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా జలపాతం వద్ద ప్రత్యేకదృష్టి పెట్టాలని దేవస్థానం వారికి సూచించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర ,మాజీఎమ్మెల్యే దివిశివరాం,కల్నల్ జయరావు,భైరవకోన మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు, అంబవరం సర్పంచ్ కొండూరువెంకటయ్య,మండల తెలుగుదేశం యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు,గుర్రంహరి,పలువురు నాయకులు,దేవస్థానం అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

# రాళ్లపాడు రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి



టంగుటూరు, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలంలో గల రాళ్లపాడు ప్రాజెక్ట్‌ను శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20 అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్ నీటిమట్టం సుమారు 15 అడుగుల నీరు చేరిందని అధికారులు ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. ఎమ్మెల్యే గారు అధికారులతో మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు నుంచి ఉత్తర కాలువ ద్వారా ఎంత మేర నీరు ప్రాజెక్టులోకి చేరుతుందని అడి గి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాళ్లపాడు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు నీరు చేరిన తర్వాత గేట్లు తెరిచి నీరు క్రింది వైపుకు విడుదల చేయ సందర్భంలో మన్నేరు పరివాహక ప్రాంత గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు ప్రాజెక్టు అధికారులు మరి యు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# మెప్మా బజార్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం పాత బస్టాండ్ వద్ద మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి సూచనలతో మెప్మా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ స్టాల్స్ ను బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు.ఈ ప్రదర్శనలో డ్వాక్రా గ్రూపు సభ్యులుచే తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్స్ ను శాసన సభ్యులు సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. ఆహార పదార్థాలను రుచి చూశారు. గ్రూపు సభ్యులు వ్యాపారాలు మెరుగు పరుచుకొను టకు అవసరమైన రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని మెప్మా సి. యమ్. యమ్. కి సూచించారు. మెప్మా సి.ఎం.ఎం. యన్. సుబ్రహ్మణ్యం, సి.ఓ.లు,ఆర్. పిలు, డ్వాక్రా సంఘాల మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: అన్ని రంగాలలో గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని విరాట్ నగర్ లో 50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలన తర్వాత టిడిపి కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహార్దశ వచ్చిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి రామారావు,బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు,యిర్రి కోటిరెడ్డి, కొంజేటి సుభాషిని,పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, నాగేంద్ర చారి, సాంబయ్య, ఖాజా రంతుల్లా,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గ్రామసీమలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో 'పల్లెపండుగ' వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.శనివారం వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామంలోని విఠలేశ్వర్ నగర్ కాలనీలో రూ 40 లక్షల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాతాళానికి పడవేశారన్నారు. రాష్ట్రాన్ని మాఫియా ముఠాలతోనూ డ్రగ్స్ డాన్లతో నింపి అరాచకం సృష్టించారన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కానరాకుండా పోయిందన్నారు.రాష్ట్రంలోని రహదారులన్నీ చిద్రమయ్యాయన్నారు.కేవలం సొంత ప్రయోజనాలు పార్టీ నాయకుల ప్రయోజనాలే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందన్నారు.విజ్ఞులైన ప్రజలు విషయాన్ని గమనించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనకు చరమగీతం పాడి,తెలుగుదేశం పార్టీ కూటమికి మద్దతు పలికారన్నారు.లోటు బడ్జెట్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని పునః నిర్మించుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి తగిన నిధులు లేనప్పటికీ కేవలం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. పంచాయతీల పరిధిలో ప్రణాళికలు సిద్ధం చేసి పంపించబడిన అన్ని పనులను సంక్రాంతి లోపు పూర్తి చేస్తామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వేమూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికా ర్జునరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు యర్రంశెట్టి కర్ణ శ్రీనివాసరావు, భట్టిప్రోలు మండల మాజీ ఉపాధ్యక్షులు యడ్ల జయశీల రావు, కనపర్తి సుందర్రావు, జిల్లా పరిషత్ సభ్యులు తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీలతో పాటు ఎంపీడీవో ఎస్.వి రమణ, ఈవోపీ ఆర్డిటి ఊహరాణి, పంచాయతీ సర్పంచ్ ధారా రవికి రన్మయి చన్నయ్య, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివా సరావు, వంగర వీరయ్య, డొక్కు శ్రీనివాసరా వులు, గొట్టుముక్కల లెనిన్, ఇస్మాయిల్,తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు ఇర్ఫాన్ బేగ్, వేల్పూరి వెంకటరావు, లంకా ప్రసాద్ సువ్వా బాబురావు,కంభం సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.పి ల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు



బాపట్ల, మేజర్‌న్యూస్: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని బాపట్ల పార్లమెంటు సభ్యులు, లోక్ సభ ప్యానల్ స్పీకర్, హెూమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో రూ. ఐదు లక్షల నిధులతో ఏర్పాటుచేసిన ఎంపీ ల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పార్లమెంట్ సభ్యులు శనివారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు కలిసి జ్యోతి వెలిగించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని పార్లమెంటు సభ్యులు చెప్పారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ప్రజలకు తెలియపరచాలన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఎస్సీ జనాభా అధికంగా ఉండడంతో వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ప్రతి ఏటా ఎంపీ ల్యాడ్స్ కింద పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.ఐదు కోట్ల నిధులు పార్లమెంట్ నుంచి విడుదలవుతాయన్నారు. వాటిని ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న ప్రాంతాలలో అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. కేంద్రం నిధు లను పర్యవేక్షించడానికి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు జరపాల్సి ఉందన్నారు. కేంద్రం నిధులు మంజూరయ్యే ఆయా శాఖల అధికారులంతా సమన్వ యంతో పని చేస్తే జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగు తుందని ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, సిపిఓ శ్రీని వాసులు, ఆర్ డి ఓ పి. గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# మల్లవరంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



పొదిలి, మేజర్‌న్యూస్: పభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలం లోని మల్లవరం, కోష్టాల పల్లి గ్రామాలలో సుమారు 11లక్షల రూపాయల అంచనా వ్యయం తో సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ జరిగింది. స్థానిక సర్పంచ్ రెడ్డిబోయిన వెంకట సుబ్బయ్య , గ్రామ పెద్దలు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కొబ్బరి కాయలు కొట్టి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ఎంపీడీఓ శోభన్ బాబు, పంచాయతీ కార్యదర్శి మారెళ్ల పద్మ, ఏపీవో వెంకట్రావు ఇంజినీర్ అసిస్టెంట్ భాస్కర్, ఎన్ ఆర్ ఈజీఎస్ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి సబ్ జైలును మరియు బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఏ. భారతి గిద్దలూరు లోని సబ్ జైలును ఆకస్మికముగా తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుతున్న సదుపాయాలను, వసతులను పరిశీలించారు. వారి మీద ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దని హిత బోధ చేశారూ.మీరు జైల్ లో ఉండుట వల్ల మీ కుటుంబ సభ్యులు ఎంతో మనోవేదన చెందుతున్నారన్నారు. ఆవేశాలకు లోను కావద్దని తెలియజేశారు. ప్రైవేట్ గా లాయర్లు పెట్టుకునే స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందజేస్తామన్నారు.న్యాయ సేవాధికార సంస్థ చట్టము ,బెయిల్స్ గురించి తెలియజేశారు.స్టోర్ రూమ్ ను పరిశీలించి వేరుశనగ పప్పులు, ధనియాలు , పసుపు నాణ్యతగా లేదని అన్నారు. విచారణ ఖైదీలకు మంచి నాణ్యత గల ఆహారాన్ని అందించాలన్నారు. లీగల్ ఎయిడ్ లాయర్లకు కేసులపై అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. మేరీ సారా దానమ్మ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. ఓంకార్ ,జైల్ సూపరెండేంట్ యూ.లింగా రెడ్డి, లీగల్ ఎయిడ్ లాయర్లు కే .రవి ప్రకాష్ బాబు ,ఎం. పిచ్చయ్య యాదవ్, యస్ కె. ఫాజిల్, మరియు న్యాయ వాదులు కే. జనార్దన్ రాజు ,ఎమ్మెస్. రైడర్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూదన్ రావు పాల్గొన్నారు. అలాగే గిద్దలూరు సందర్శనలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో మరియు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశా లలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. ఆహారాన్ని నాణ్యంగా సరైన సమయంలో అందించాలన్నారు. విద్యార్థులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్ కరపత్రాలను పాఠశాలలో అంటించమని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి. ఏ.ఓంకార్ ప్రధానోపాధ్యాయులు నాగ భూషణ్ రెడ్డి ,అనురాధ ఉపాధ్యాయులు , విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు .పిఆర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకము మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని న్యాయవాది కే .రవి ప్రకాష్ బాబు గారు పరిశీలించారు.

# ప్రజలకు జవాబు దారిగా ఉండి అభివృద్ధి చేస్తా: గొట్టిపాటి లక్ష్మీ



ముండ్లమూరు మేజర్ న్యూస్: నియోజకవర్గం లోని ప్రజలకు జవాబు దారి గా ఉండి ప్రజలు కు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించి జవాబు దారి గా నిలుస్తానని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు, మండలం లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పల్లె పండుగ వారోత్సవాలలో" భాగంగా శంకరాపురం, నూజల్ల పల్లి, మారెళ్ల, జమ్మలమడక, పూరిమెట్ల గ్రామాలలో చేపట్టిన రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూఐదేళ్లలో రాష్ట్రాన్ని వైసిపి సర్వనాశనం చేసిందని, మనం తిరిగి రాష్ట్రాన్ని పురోగతి వైపు నడిపించేందుకు సమిష్టిగా కృషి చేయడం అవసరమన్నారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి తాను చేస్తున్న నిరంతర కృషిని, పడుతున్న తపనను మాకు వివరించడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తితో మన ప్రాంతాన్ని కూడా అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి గ్రామపంచాయతీ వారోత్సవాలు పేరుతో పల్లె పండుగను నిర్వహిస్తూ, పల్లెల్లో ప్రగతి కోసం సంక్షోభంలో ఉన్న ఈ సమయంలో అభివృద్ధి కోసం నిధులను కేటాయించి రోడ్లు డ్రైన్లు నిర్మించుకునే ఒక సదవకాశాన్ని మనకు అందజేశారాన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనుల నాణ్యతత, ప్రజల జవాబుదారితనంతో ప్రజా సంక్షేమం కోసం మంచి చేయాల్సిన అవసరం బాధ్యత మనపై ఉందన్నారు. అధికారులు, మన పార్టీ నేతలు, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి కోసం పాటుపడదామన్నారు. నాలుగు నెలల కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం జరిగిందని, ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఒక్కొక్కటి ప్రారంభిస్తూ ముందుకు వెళుతుందన్నారు. త్వరలో దర్శి పట్టణంలో మనం కూడా అన్నా క్యాంటీన్ ను ఏర్పాటు చేయబోతున్నామని, దీపావళి కానుకగా మహిళలకు ఇచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కూడా అమల్లోకి వస్తుందని ప్రకటించారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇదే విషయాన్ని ప్రజలకు తెలియజేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని చేప ట్టామని వివరించారు. దర్శి ప్రాంతంలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్స్కూల్, దొనకొండలో పారిశ్రామికవాడ, కళ్యాణ మండపం నిర్మాణం, రైతు బజార్ నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణం ఇలా అనేక కార్యక్రమాలను గత తెలుగు దేశం ప్రభుత్వం ప్రారంభిస్తే వైసిపి ప్రభుత్వం పట్టించుకోకుండా వర్గాభేదాలు, వైశమ్యాలలు ప్రాధాన్యతనిచ్చి ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికి వదిలేసిందని డాక్టర్ లక్ష్మి విమర్శించారు. వాటన్నింటినీ తిరిగి ప్రారంభమయ్యే దిశగా దర్శి అభివృద్ధి సమాధానంగా ముందుకు వెళదామని వివరించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు, ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి, రైతులకు డ్రిప్ లు, పాడి రైతులకు 90 శాతం సబ్సిడీతో షెడ్లు,విశాఖ రైల్వే జోన్ క్లియర్ అయ్యిందని, రాజధాని రైతులకు రూ.400 కోట్లు బకాయిలు చెల్లించాంఅని,శాంతిభద్రతల విషయంలోనూ రాజీ పడకుండా నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇస్తున్నాం. ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు ఇవ్వడంతో పాటు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లస్థలం అందిస్తామన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తాం అని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ మాజీ యంపిపి మందలపు. వెంకట్రామయ్య, మాజీ జడ్. పి. టి.సి కొక్కెర నాగరాజు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు క్లస్టర్ సుంకర రాఘవ రెడ్డి, శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి, మందలపు తిరుపతి రావు,ముండ్లమూరు మండలం లోని వివిద హెూదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



కొమరోలు, మేజర్ న్యూస్: పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని అంతర్గత రోడ్లన్నీ సీసీ రోడ్లుగా మార్చి అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం నాడు కొమరోలు లోని గ్రామ సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యేకు కొమరోలు మండల ప్రజలు, అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొమరోలు గ్రామ పంచాయతీకి సంబంధించి 80 లక్షల నిధులతో గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్ల కొరకై శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమరోలు మండలానికి సంబంధించి సుమారు రెండు కోట్ల 50 లక్షల నిధులతో తొలి విడతగా అన్ని గ్రామ పంచాయతీలలో అత్యవసరమైన అంతర్గత రోడ్లను గుర్తించి వాటిని పనులు నిర్వహించడం జరుగుతుందని అనంతరం మిగిలిన రోడ్లను కూడా సిసి రోడ్లుగా మార్చడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా పల్లెలను గ్రామాలను సంపూర్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్లను నిర్మించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్వలి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, పంచాయతీరాజ్ డిఇ సుబ్బారెడ్డి, ఏఈలు వీరయ్య, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఏపీవో మహాలక్ష్మి, స్థానిక నాయకులు సంజీవరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, వెంకటేశ్వర్రెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, టీవీ రమణ, గ్రామపంచాయతీలో నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ దినకర్‌ను కలిసిన బిజెపి నాయకులు



సిఎస్ పురం, మేజర్ న్యూస్: రాష్ట్ర 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ గా శనివారం భాద్యతలు చేపట్టిన లంకాదినకర్ ను కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కె.వి.రమణయ్య అధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం నాయుడు పలువురు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.అమరావతి కార్యాలయంలో చైర్మన్ దినకర్‌ను కలిసిన నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం శాలువాతో సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గానికి అధికాప్రాధాన్యత ఇవ్వాలని అభివృద్ధికి సహకరించాలని బిజెపి నాయకులు కోరారు.ఈసందర్భంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి ఎన్డీఏ కూటమిని బలోపేతం చేయాలని బిజెపి నాయకులకు చైర్మన్ లంకాదినకర్ సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కె.వి.రమణయ్య, నరాల శ్రీనివాసరెడ్డి, ఇండ్ల వెంకటసత్యం నాయుడు, జె.చినసుబ్బయ్య, విజయ కుమార్ ఆచారి, యు.శ్రీను,డి.వెంకటచరణ్ తదితరులు ఉన్నారు.

# దామచర్ల రమేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.30,000 చెక్కుఅందజేత



జరుగుమల్లి మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావగూడూరు గ్రామానికి చెందిన దామచర్ల రమేష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో శనివారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో ఎంపీ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ 33 వేల చెక్కును మా గుంట శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ఈ చెట్టును పంపిణీ చేశారు తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అంటూ పేదల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈయన వెంట మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ చిలుకూరుపాడు టిడిపి నాయకుడు నలదల సుబ్బారావు పాలడుగు కార్తీక్ కంచర్ల రామకృష్ణ పాల్గొన్నారు

# రూ.45లక్షలతో సీసీ రోడ్డులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టన పల్లె పండుగ వార్షికోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో రూ.45లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డులకు శంకుస్థాపన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, యూనిట్ ఇంచార్జి కనగాల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ బేబీ రాణి, డిఇ కృష్ణమోహన్, ఎంపిడిఓ నాగలక్ష్మి, ఎమ్మార్వో ప్రవీణ్, మండల, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మెను ప్రకారం భోజనం అందించాలి
## జిల్లా న్యాయమూర్తి ఎ.భారతి

దర్శి మేజర్ న్యూస్. సబ్ జైలు లోని ఖైదీ లకు మెను ప్రకారం భోజనం అందించాలని జిల్లా జడ్జ్ ఎ. భారతి కోరారు. దర్శి సబ్ జైలు ను జిల్లా జడ్జ తనిఖీ నిర్వహించారు. ఖైదీ లు బయటకు వెళ్లిన తర్వాత సత్ ప్రవర్తన కల్గి ఉండాలని కోరారు. సమాజంలో మంచిగా మెలగాలని ఆమె కోరారు. జైలు లో ఖైదీల కు అందుతున్న న్యాయ సేవ లు గురుంచి ఖైదీ లను అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయాలును అడిగి తెలుసుకున్నారు. జిల్లా జడ్జ్ వెంట దర్శి సబ్ జడ్జ్ ఎస్. శివ శంకర్ రెడ్డి, పొదిలి జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ ప్రత్యుష, సబ్ జైలర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



## అరిగెల వారి నూతన గృహ ప్రవేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం, ముండ్ల పాడు పంచాయతీలోని, బురుజుపల్లె గ్రామంలో అరిగెల వీర నారాయణ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గోని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వేటపాలెం విద్యార్థిని



వేటపాలెం, మేజర్‌న్యూస్: జడ్పీహెచ్ స్కూల్ త్రోవగుంట నందు బాలికల అండర్ 17 వాలీబాల్ జిల్లాస్థాయి సెల క్షన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల బాలికలు వేటపాలెం పాఠ శాలలో 9వ తరగతి చదువుతున్న కె. పుష్ప అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనటకు ఎంపికైన ట్లు.ఈ విద్యార్థిని ఈనెల 21వ తారీఖున శ్రీ సత్య సాయి జిల్లా హిందూపూర్ లో జరుగు రాష్ట్రస్థాయి పోటీ లలో పాల్గొననున్నట్లు పాఠశాల హెచ్ఎం ఫణి సత్యనా రాయ ణ తెలిపారు. ఈ విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబర చుట కు తర్ఫీదునిచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ ఏ కోటే శ్వర మ్మ మరియు జే శ్రావణి లను ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

## దుకాణదారులను హెచ్చరిస్తున్న ఎంపీడీవో, పిఓపిఆర్డి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం గ్రామ పంచాయతీలో ఉన్న పాత పంచాయతీ కార్యాలయం లో చుట్టూ ప్రక్కల వ్యాపారస్తులను, అక్కడ వున్నా ప్రజలను ఎంపీడీఓ జి . రాజు కుమార్, ఈవోపీఆర్డి రామ సుబ్బ య్య పిలిపించి ప్రభుత్వ కార్యాలయాల దగ్గర లోపల గాని చుట్టూ ప్రక్కల గాని ఎవరైనా అ సాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించిన అధికారులు.

## రాచూరులో పల్లె పండుగ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పల్లె పండుగ సచి వాలయం వారోత్సవాలు కార్యక్రమాన్ని పురస్కరించు కుని శనివారం భట్టిప్రోలు మండలం రాచూరు గ్రామం లో జరిగింది.ఈ మేరకు ఇటీవల పంచాయతీ సమావే శాల్లో నిర్ణయించిన ప్రతిపాదనల ప్రకారం రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవో ఎస్ వి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పను లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. వారోత్స వాలలో భాగంగా నిర్మించనున్న అంతర్గత సిసి డ్రైన్స్, మెటల్ రోడ్లకు నిధులు మంజూరు అవుతాయన్నారు. ఎంపీడీవో ఎస్ వి రమణతో పాటు పంచా యతీ సెక్రట రీ, ఎంపీటీసీదున్న తిరుపతి బాబు,పాములు, అంజయ్య, చిలకా నాంచారయ్య,టీడీపీ కార్య కర్త లు పాల్గొన్నారు.

## బాపట్ల డిపో మేనేజర్‌గా శ్రీమన్నారాయణ బాధ్యతలు స్వీకరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏపీ ఎస్ ఆర్టీసీ బాపట్ల బస్సు డిపో నూత న మేనేజర్ గా బి. శ్రీమ న్నారాయణ శని వారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిపో లోని ఉద్యోగులు అందరూ స్వాగతం పలికారు.

# పల్లె పండుగతో రోడ్లకు మహర్దశ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపా డు గ్రామంలో 48లక్షరూపాయలతో తర్లుపాడు బిసి కాలనీ, కోట బాజర్ లో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల పనుల శంకు స్థాపన కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద తర్లుపాడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తర్లుపాడు టిడిపి నాయకులు మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధి పండగ మొదలైందని, ఇది అసలైన పండగని, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రాలు, దేశము బాగుంటాయని, గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వంను అధికారంలోకి తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచా యతీల మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపి ంచడానికి సీఎం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగష్టు23,న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభీష్టం మేరకు సీసీ రోడ్లు మరియు డ్రైన్లు పనులను చేస్తున్నామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం అనేది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవు తుందని, ఒకేరోజు 13,326 పంచాయతీలకు గ్రామసభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం, చారిత్రాత్మక విషయమని, పల్లె పండుగలో రాష్ట్రంలో 4,500 కోట్లతో 30 వేల పనులను చేపడుతున్నామని అన్నారు. గ్రామాలను ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలి పారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ వన్నెబోయిన అంకమ్మ టీడీపీ నాయకులు కాలంగి శ్రీనివాసులు, గౌతుకట్ల సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, గోసు నరసింహ, ఈర్ల పెద్ద కాశయ్య, జాన్ బనియన్, ఓం,గోసు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిశ్శబ్ద నడక




చీరాల, మేజర్‌న్యూస్: ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మాన వ అక్రమ రవాణా మరియు బానిసత్వాన్ని నిర్మూలనలో భాగంగా శనివారం వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగు తుందని చీరాల డిఎస్పిపి జగదీష్ నాయ క్ అన్నారు. శనివారం నాడు మదర్ సర్వీస్ సొసైటీ చీరాల వారి ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన వాక్ ఫర్ ఫ్రీడం కార్యక్ర మాన్ని జండా ఊపి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మానవ అక్రమ రవాణాన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని అన్నారు. ముఖ్యంగా యువత ఈ బాధ్యతను స్వీకరించాలని వారు కోరారు.భారతదేశంలో 100కు పైగా ప్రదేశాలలో ఈ వాక్ ఫర్ ఫ్రీడమ్ అనేది నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మానవ అక్రమ రవాణా నివాళులకు సంబంధించి కార్యక్రమంలో పాల్గొన్న అందరిచే ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు, ప్రిన్సిపల్ సోమేశ్వరావు,కళాశాల యాజమాన్యం ఎం రాంబా బు, ఎస్ జె వి సురేష్ కుమార్, గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినిలు ప్రిన్సిపల్ వివి ఫణీంద్ర కుమార్ మరియు చీరాల మహిళా మండలి ప్రాజెక్టు మేనేజర్ కె వెంకట్రావు మహిళా మండలి ప్రాజెక్టు సిబ్బంది, డీసీఐసీ కన్వీనర్ డి ఇమ్మానుయేల్,కరుణ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ టి పాపయ్య ,హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ సూర్య ప్రశాంతి రాయ్,పోలీసు సిబ్బంది మరియు ఆయా కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిరోధకానికి సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం




కనిగిరి, మేజర్‌న్యూస్: సేవ అనే స్వచ్ఛంద సంస్థ బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ చంద్రచూడ్, జె బి పార్దివాల,జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విలువరించిన తీర్పులో బాల్య వివాహం సామాజిక దురాచారమని వ్యక్తిగత చట్టాలు బాల్య వివాహ నిరోధక చట్టాన్ని అడ్డుకోజాలవని సుప్రీంకోర్టు స్పష్టీకరణ చేస్తూ బాల్య వివాహల నిరోధానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకాలు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు హర్షం వ్యక్తం చేశా రు.బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా బాల్య వివాహల నిరోధానికి సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచాలని కోరారు.

## 8వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్:గిద్దలూరు మండలం ముళ్ళపాడు జడ్పీ హై స్కూల్ 8వ తరగతి చదువుతున్న 22మంది, నిన్నటి రోజు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ తురిమెళ్ళ లో జడ్పీ హైస్కూల్ కేస్. పల్లెలు 6మంది టోటల్ 44 మంది విద్యార్థిని విద్యార్థుల కు ఎన్ ఎం ఎం ఎస్ స్టడీ మెటీరియల్ ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టరు సిబ్బంది పాల్గొనడం జరిగింది స్కూల్ బృందం ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు గుర్తింపుగా శాలువాతో సన్మా నించడం జరిగింది గవర్నమెంట్ స్కాలర్షిప్ కోసం ఎంట్రన్స్ టెస్ట్ మెటీరియల్. ఎన్ ఎం ఎం ఎస్ తరుపున 44 మందికి ఉచితంగా సప్లై చేయడమైనది ఈ మెటీరియల్ ద్వారా బాగా చదువుకొని గవర్నమెంట్ ద్వారా మెరిట్ స్కాలర్షిప్ సం వత్సరానికి 12,000, పొందే అవకాశం ఉన్నది కనుక. 400 రూపాయలు విలువ చేసి పుస్తకం గవర్నమెంట్ స్కూల్ పిల్లలు కొనలేరు కాబట్టి ఈ విషయాన్ని గమనించిన ఫాతి మా స్వచ్ఛంద సేవా సంస్థ ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు యన్ .కాశింవలి టీచర్ మాట్లాడు తూ పిల్లలు ఇష్టంతో కష్టపడి చదివినట్లయితే మంచి ఫలి తాలు సాధిస్తారని తెలియజేస్తారు ప్రతి ఒక్కరూ పోటీ తత్వం తో చదివి మంచి మార్కులుతో పాస్ కావాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తురిమెళ్ళ, పల్లి ముం డ్లపాడు హైస్కూల్ హెడ్మాస్టర్లు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు తర్వాత ఈ కార్యక్రమంలో నంద్యాల కాశిం వలి నంద్యాల ఖాదరబాష. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లారీ ఎక్కడంతో మహిళా మృతి

దొనకొండ,మేజర్‌న్యూస్: మండలంలోని కొచర్లకోటలో లారీ మహిళా పై ఎక్కడం తో తీవ్ర గాయాలు కావడంతో మార్కా పురం ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు చికిత్స పొందుతూ ఆమె మృతిచెం దింది ఎస్ఐ విజయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొచర్లకోట గ్రామానికి చెందిన చీరాల సంతమ్మ (55) అనారో గ్యం బాగా లేకపోవడంతో ఆర్ఎంపీ వద్దకు వెళ్లి మందులు తీసుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా మాచర్ల కు చెందిన సిమెంట్ లారీ కొచ్చర్ల కోటలో సిమెంట్ దించేందుకు వస్తుంది లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో మహిళ పైకి లారీ ఎక్కిందని చెప్పారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

## అంగన్వాడీ కేంద్రం అభివృద్ధికి వెంకటరెడ్డి చేయూత



సీఎస్ పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రం అభివృద్ధికి మండ లంలోని ఉప్పలపాడు గ్రామానికి చెం దిన మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి సు మారు 25వేల రూపాయల విలువ గల తలువులు సామగ్రికి అందజే శారు. అం గన్వాడీ కేంద్రంలోని మూడు తలుపులు పూర్తిగా పాడైపోవడంతో వెంకటరెడ్డి ప్రత్యేకంగా నాణ్యమైన మూడుతలు పులు ఇతర అవసరమైన సామగ్రిని ఏర్పాటు చేయించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రం అభివృద్ధికి చేయూ తనిచ్చిన చెరుకుపల్లె వెంకటరెడ్డికి అంగన్వాడీ కార్యకర్త నారాయణమ్మ అంగన్వాడీ తరపున ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పల్లె పండుగ



తాళ్ళురు, మేజర్‌న్యూస్: గ్రామాల అభి వృద్దే లక్ష్యంగా పల్లె పండుగ పంచా యతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు అన్నారు . మంగళవారం మండలంలోని కొర్ర పాటి వారి పాలెం పంచాయతీలో రూ. 15 లక్షలతో సిమెం టు రోడ్లు, పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఉపాధి పథకం నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొరపాటి రామయ్య కోట చిరంజీవి సెక్రె టరీ డి కళ్యాణ్ వర్క్ ఇన్స్పెక్టర్ దేవా ఏపీవో మురళీ, ఈసీ ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట్లపంచాయతీలో ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల మండలంలోని నల్లగుంట్ల గ్రామపంచాయతీలో పల్లె పండుగ వారోత్సవాలు భాగంగా సీతారామ బజార్ లో సిమెంట్ రోడ్డు కు భూమి పూజ చేసి టెంకాయ కొట్టి ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరో మల్లికార్జున్రెడ్డి. టి.ఎన్. యు. టి సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి. సోముపల్లి శేఖర్. మాజీ రామకృష్ణయ్య. నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ప్రభుత్వ. అధికారులు శ్రీకారం చుట్టారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. తెలుగుదేశంమండల కన్వీనర్ ఏరువా. మల్లికార్జున్రెడ్డి. బట్టు సుధాకర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధికి బీజం పడిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ఎక్కడా నయా పైసా అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రెటరీ రంగయ్య. సచివాలయం సిబ్బంది. టిడిపి ఎస్సీ సెల్ నాయకులు చంటి, మైనార్టీ నాయకులు ఎస్కే. మంజూరు. పాల అంకయ్య. ఆదినారాయణ. చెన్నయ్య. మీ ఇంటికి వెంకటేశ్వర్లు. ఎస్ కే. వలి. తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి: కె.వి రమణ



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు గత వారం రోజులు గా కురుస్తున్న వర్ష ముల వలన వివిధ పంటలలో తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవ గాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి కె.వి.రమణ మాట్లాడుతూ ప్రస్తుతము గ్రామాల్లో వరి పెరుగుదల దశలో ఉంది ఈ వర్షపు నీరు వలన ముంపుకు గురైతే త్వరగా నీటిని బయటికి పంపాలి ఎకరాకు 30 కిలోల ఏరియా మరియు 15 కిలోల పొటాషియం పైపాటుగా వేయాలి. మండలంలో సజ్జ కంకి దశలో కోతకు సిద్ధంగా ఉన్నందువలన వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి తీసివేయాలి వర్షాలు అధికమై నెలలో తేమ ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో పొటాషియం నైట్రేట్ లేదా ఒక శాతం నీటిలో కరిగే ఎరువులు అయినా 19:19:19 లేదా 20 20 20 పిచికారి చేయాలి మరియు కోత కోసిన వైరులో గింజ మొలక రాకుండా పాడుకాకుండా ఉండా లంటే వర్షాలు తగ్గిన వెంటనే కంకులపై ఉప్పును ఒక లీటర్ నీటికి 50 గ్రాములు కలిపి పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి దేవి రెడ్డి శారద రైతులు వెండిదండి మాలకొండ రెడ్డి మాజీ ఎంపీటీసీ మూరక వెంకటరెడ్డి వెండిదండి మహేశ్వర్ రెడ్డి మరియు అధికారులు పాల్గొన్నారు.

## చెవులో పువ్వు పెట్టుకుని మున్సిపల్ కార్మికుల నిరసన



మార్కాపురం, మేజర్‌న్యూస్: అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికు లను విధులకు తీసుకోవాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో జరిగే రిలేదీక్షల్లో భాగంగా చెవిలో పువ్వుపెట్టుకుని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాకార్యదర్శి డికెయం రఫీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల అధికారుల మొండి వైఖరి విడనాడాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధులోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులతో కార్మికులను బలి చేయొద్దని, అధికారులు చట్టబద్ధంగా తమ విధులు నిర్వహించాలని, నియమ నిబంధనలను అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. తమ సొంత వ్యవహారంగా నిబంధనలు అతిక్రమణిస్తూ వ్యవహరిస్తున్న తీరును ఆయన దూయబెట్టారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి, కార్మికులను తొలగించి వారి జీవితాలతో చలగాటం వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కె సుబ్బరాయుడు, రమణ, యూసుఫ్, పి శ్రీను, సలాం, సుబ్బారెడ్డి, షేక్ షబ్బీర్, ఎస్.కె ఇమాంసా, నాగేంద్ర వెంకటయ్య, నాగయ్య, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## డి.ఈ మృతి చాల బాధాకరం. డాక్టర్ లలిత్ సాగర్



దర్శి మేజర్‌న్యూస్: పంచాయతీ రాజ్ డిఈ ఆదిశేషు గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం. విషయం అని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అన్నారు. డి.ఈ అదిశేషు మృతి చెందారన్న వార్త తెలుసున్న కడియాల లలిత్ సాగర్ శనివారం గుంటూరు లోని మృతుని నివాసం వద్దకు వెళ్లి ఆదిశేషు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతిని టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తెలిపారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా అట్లతద్ది వేడుకలు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణం లోని హరిహర గోకులం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో అట్లతద్ది వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ గతంలో మన సమాజంలో ప్రతీ పండుగా చాలా ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే వారనీ, అటువంటి వాటిలో అట్లటద్దె ఒకటన్నారు. దానినే ఉయ్యాల పండగ అని కూడా అంటారని, ఇలాంటి రోజున చిన్న, పెద్ద, వర్ణం, మతం తేడా లేకుండా అందరూ పెద్ద వేప చెట్లకు, లేదా విడిగా తాటిమానులతో ఏర్పాటు చేసిన ఉయ్యాలలూగి హుషారుగా సంతోషంగా గడిపే వారనీ అన్నారు. అద్దంకి లోని హరి హర గోశాల నిర్వాహకుడు గోనుగుంట్ల సుబ్బారావు, రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ ఆధ్వర్యంలో హరి హర గోశాలలో తాటిమానులతో పెద్ద ఉయ్యాల ఏర్పాటుచేసి అట్లతద్దె వేడుక ఘనంగా జరపటం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి మురళి సుధాకర రావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ మహమ్మద్ రఫీ, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, ఉటుకూరు నగరాజకుమారి, కాకర్ల వెంకటేశ్వర్లు, పసుపులేటి ఆంజనేయులు, బాచిన పూర్ణ, సుబ్రహ్మణ్యం, చామర్తి గురుశేఖర్, అమరనేని శ్రీనివాసరావు, పోకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మలో గలంతైన యువకుని మృతదేహం లభ్యం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామం లో గుండ్లకమ్మలో గళ్ళంతైన యువ కుడు గంగిశెట్టి బ్రాహ్మనాయుడి మృత దేహం శనివారం లభ్య మైంది. గురువారం సాయంత్రం గల్లంతైన బ్రహ్మనాయుడి ఆచూకీ కోసం గురువారం నుంచి గాలిస్తు న్నారు. శనివారం ఉదయం గల్లంతైన ప్రదేశానికి అరకిలోమీటర్ దూరంలో ముళ్ల పొద దగ్గర మృత దేహంను గుర్తించి స్థానికుల సహాయంతో ఒడ్డుకు చేర్చారు. మృత దేహంను పోస్టు మార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## రైతులకు శిక్షణ




చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని కూనంనేనివారి పాలెం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వ ర్యంలో RKVY RAFAAR పథకము 2024-25 క్రింద రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులకు వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి డి. వి. భాస్కర్ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, ఈ పంట ప్రాముఖ్యత గురించి వివరించారు. డి. ఆర్. సి. వ్యవసాయ అధికారి వి. వి. శేషమ్మ వరి, కంది, శనగ, మినుము, పొగాకు పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, వరి నేరుగా విత్తే పద్ధతి, జీవన ఎరువులు, జీవ శిలీంధ్ర నాశినుల గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించిన శిక్షణా కరదీపికను రైతులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎ. ఇ. ఒ. పి. వెంకటేశ్వర్లు, వి. ఎ. ఎ. బి. రంగ దివ్య, రైతులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించి సూచనలిచ్చిన వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్



తరుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని గత 5 రోజులుగా కురుస్తున్న వర్షాలకు తర్లుపాడుమండలంలోని సీతానాగులవరం, చెన్నారెడ్డిపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో రైతులు సాగుచేసిన మినుము, ప్రత్తి, కంది, మరియు పొగాకు పంటలను మార్కాపురం డివిజన్ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీనాయక్, మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారుసయుక్తంగా రైతు సోదరులతో మాట్లాడుతూ వర్షాలు తగ్గిన తర్వాత దెబ్బతిన్న పంటల ప్రాథమిక నివేదికలను పై అధికారులకు తెలియజేస్తామని అన్నారు.మినుములో ఈ వర్షాలకు ఇనప ధాతువు లోపం ఎక్కువగా వచ్చిందని, దీనివల్ల పైరంతా తెల్లగా అయ్యి మొక్క ఆహారం తయారు చేసుకోలేక ఎండిపోతుందని తెలిపారు , దీని నివారణకు ఈ డి టి ఏ (ఫెర్రస్ సల్ఫేట్) 1 గ్రామం లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ఇలా వారానికి 2 సార్లు పిచికారి చేయాలిని తెలిపారు. అలానే కంది పంటలో వర్షానికి ఏరిపెడ్ నల్లి ద్వారా ఎర్ర తెగులు వ్యాపిస్తుందని, దీని నివారణకు వెట్టబుల్ సల్ఫర్ ఎకరాకు 500 గ్రాములు వర్షం వెళ్ళిన వెంటనే పిచికారీ చేసి నివారించవచ్చని తెలిపారు. ఈకార్య క్రమంలో విఏఏఎస్ విష్ణు, పూర్ణ శంకర్, సావిత్రి, రైతులు పాల్గొన్నారు.

## యాదవ యువకుని మృతిపై విచారణ చేపట్టాలి: మిరియం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ప్రకాశం జిల్లా చీరాల నియోజకవర్గం పాపాయపాలెం గ్రామానికి చెందిన యాదవ యువకుడు పులి శ్రీనివాసులు మూడు రోజుల క్రితం అనుమానస్పదంగా మృతిపై పోలీసులు పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసులు మరణం సహజ మరణం కాదని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.

మరణంపై పోలీసు వారు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. వెంటనే మరణించిన పులి శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు న్యాయం చేకూరే విధంగా పోలీస్ శాఖ వ్యవహరించాలని కోరారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఇది మరణం కాదు హత్య అని అనుమానిస్తున్నా, పోలీస్ వారు పట్టించుకోవట్లేదు అని ఆవేదన చెందుతున్నా పోలీసు ఉన్నతాధికారులు స్పందించకపోవడం దారుణమని శ్రీనివాసులు తెలిపారు. రెండు రోజుల్లో యాదవ జేఏసీ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ పాపాయిపాలెం గ్రామానికి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు.



## అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం రూ.4లక్షలు విరాళం

### సిఎం చంద్రబాబుకు చెక్కును అందజేసిన కళాకారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం సేకరించిన రూ 4 లక్షలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేశారు. శనివారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ ఆఫీసులో చంద్రబాబు నాయుడ్నీ కలిసి నగదు చెక్కును అందజేశారు. వరద బాధితుల సహాయార్థం నిర్వహించిన కళా ప్రదర్శనలకు దాతలు ఇచ్చిన, రోడ్స్‌లో వచ్చిన నిధిని రెండు లక్షలు, పద్మశ్రీ ఎడ్ల గోపాలరావు రెండు లక్షల రూపాయలు మొత్తం కలిసి నాలుగు లక్షల రూపాయలను అందించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కళాకారులు పడుతున్న కష్టాల గురించి అదేవిధంగా కళాకారులకు అందవలసిన బెనిఫిట్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు గంట మంగాదేవి, ఉపాధ్యక్షురాలు బోను దుర్గ, అధ్యక్షులు ద్వారపురెడ్డి ధనుంజయరావు, కార్యదర్శి రౌతు వాసుదేవ్, మువ్వల వెంకటరమణ, బొంగు భాస్కర్, మిమిక్రీ శివ, గంటా సూర్యనారాయణ, ఎడ్ల గోపాలరావు, జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, గాయనీమణులు ఏల్చూరి అనంతలక్ష్మి, తాళ్లూరు శ్రీదేవి, చల్లా నాగేశ్వరమ్మ, దేనువకొండ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటను కలిసిన మైన్స్, జియాలజీ శాఖాధికారులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ రాజశేఖర్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వర్మ, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ బాబులు మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని మాగుంట కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## స్నేహ హాస్పిటల్‌ను సందర్శించిన ఎంపి మాగుంట





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సుంద రయ్య భవన్‌లో నూతనంగా ప్రారంభోత్సవం జరిగిన స్నేహ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను శనివారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సందర్శించారు. ముందుగా మాగుంటకు హాస్పిటల్ నిర్వహకులు డాక్టర్ శరత్ మల్లాపెద్ది, డాక్టర్ స్నేహ యడ్లపల్లిల తో పాటు వైద్య బృంద సాదర స్వాగతం పలికారు. అనంతరం పలు విభాగాలను మాగుంట ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ మళ్లీపెద్ది వి. కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీడాప్ సమావేశంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువతకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ, రూరల్ ఎంపవర్మెంట్ సమావేశంలో ఏపి మారిటైం మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీడాప్ చైర్మన్ జి. దీపక్ రెడ్డి, ఎమ్మెల్సీ పి. అశోక్ బాబు, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఏపి టిడిసి చైర్మన్ నూకసాని బాలాజీ, ఎంఎస్ ఎంఈడిసి చైర్మన్ టి. శివశంకర్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, టిడిపి ఎన్నారై విభాగం వేమూరి రవి, తదితరులు పాల్గొన్నారు. ఈ





సమావేశంలో దామచర్ల సత్య పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## వివాహ వేడుకలో ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో శ్రీ నక్క సుకుమార్, శ్రీమతి కాంతమ్మ కుమారుడు సుజిత్, ప్రీతీ ఐశ్వర్యల వివాహ మహోత్సవంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. నూతన వధువరులను ఆశీర్వదించారు.

మాగుంట వెంట అయినాబత్తిన ఘనశ్యాం, కుప్పా రంగసాయి, నాదెండ్ల సుధాకర్, డా. రాజ్‌విమల్, సింగ్‌మాస్టర్ తదితరులు ఉన్నారు.



## నూతన రోడ్లకు ఎమ్మెల్యే ఇంటూరి శంకుస్థాపన



కందుకూరు, మేజర్‌న్యూస్: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం లింగ సముద్రం మండలం ముత్యాలపాడు పంచాయతీలో 21.33 లక్షల రూపాయలతో, పెదపవని పంచాయతీలో 12.67 లక్షల రూపాయలతో, చినపవని పంచాయతీల్లో 26.77లక్షల రూపాయలతో నూతన రోడ్డు పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గ్రామాలు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామస్థాయిలో తీసుకున్న తీర్మానాలతో మన నియోజకవర్గంలో రూ.15కోట్లతో నూతన సి.సి రోడ్లు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాబోయే రోజులలో అన్ని పంచాయతీల్లో సిసి రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయ తీరాజ్ డిఇ వెంకటేశ్వరరావు ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ తుమాటి గిరిజమ్మ, నాయకులు యల్లావుల మాధవ, గొర్రెపాటి సాంబయ్య, మోతుకూరి పర్వతాలు, కంకణాల సుబ్బులు నాయుడు, భత్తుల శ్రీనివాసులు, ఏపూరి పద్మారావు, షేక్ నాయబ్ రసూల్, ఎస్కే రఫీ, కరిముల్లా సిద్దయ్య, సోంపల్లి మనోహర్ కేశినేని నాగేశ్వరరావు, ఉమ్మనేని నరసింహారావు, ముల్లపాటి చౌదరి, బోయపాటి వెంకటేశ్వర్లు, గొర్రెపాటి శ్రీను అన్ని గ్రామపార్టీల అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి యువనేత మన్నేపల్లికార్తీక్ విరాళం

### కార్తీక్‌ను అభినందించిన ఎమ్మెల్యే ఉగ్ర



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికిగాను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మండల కేంద్రమైన సీఎస్.పురం పట్టణానికి చెందిన యువనాయకుడు, పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు రూ.25,000 విరాళం అందజేశారు. శనివారం కనిగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగ్రను యువనేత కార్తీక్ మిత్రబృందంతో కలిసి నగదు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కోసం సహకారం అందించినందుకు మన్నేపల్లి కార్తీక్‌ను అభినందించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రను కలిసినవారిలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు, మన్నేపల్లి సాయి, సంగిశెట్టిసుబ్బారావు, గుర్రంహరిబాబు ఉన్నారు.

## 20 సూత్రాల అమలు చైర్మన్ దినకర్‌కు షేక్ రియాజ్ అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ 20 సూత్రాల అమలు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లంక దినకర్ కి ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ అభినందనలు తెలియజేశారు. ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం ఇరువురు పలు విషయాలు మాట్లాడుకున్నారు.



